# అమృత్ తెలంగాణ

AT

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 256. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.01.07.2025 పేజీలు :8, వెల:రూ.2.00


## బోధన ఆసుపత్రులకు కలెక్టర్ లే "బాస్"లు

- బాధ్యతలు అన్ని కలెక్టర్ లకే
- తెలంగాణ సర్కారు కీలక నిర్ణయం
- ఆస్పత్రుల్లో పారిశుద్ధ్యం భద్రత రోగుల సేవలు భోజనం పర్యవేక్షణ కలెక్టర్ లకే బాధ్యత
- ఇన్ పేషెంట్ అవుట్ పేషెంట్ల సంఖ్య పెంచడంపై సర్కారు కీలక నిర్ణయం
- ఇకనుండి కాలేజీలు బోధనా ఆస్పత్రుల తనిఖీ కమిటీలో కలెక్టర్లకు స్థానం
- జూన్ 25 నుంచి 29 వరకు ఆస్పత్రి కళాశాల తనిఖీలు 30న సర్కారుకు నివేదిక
- జూన్ 2028 నాటికి 100% ఆసుపత్రుల్లో సౌకర్యాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం
- 34 ప్రభుత్వ వైద్య కళాశాలలో అనుబంధ ఆసుపత్రులలో కలెక్టర్ల బాధ్యతలు
- జీవో నెంబర్ 276 జారీ చేసిన తెలంగాణ సర్కార్




హైదరాబాద్,( అమృత్ తెలంగాణ ): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 34 ప్రభుత్వ వైద్య కళాశాలలో వాటికి అనుబంధంగా ఉన్న ఆసుపత్రిలో కు సంబంధించిన అన్ని అధికారాలు ను తెలంగాణ ప్రభుత్వం కలెక్టర్లకు బాధ్యతలు అప్పచెప్పుతూ జీవో నెంబర్ 276 ను జారీ చేసింది. జూన్ 2028 నాటికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 34 ప్రభుత్వ వైద్య కళాశాలలో మరియు అనుబంధ ఆసుపత్రిలో అన్ని రకాల మౌలిక సౌకర్యాలు వసతులు కల్పించాలని లక్ష్యంగా తెలంగాణ సర్కారు కీలక నిర్ణయం తీస్తుంది. ఇందుకుగాను సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయనుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో బోధనాత్పత్తుల అభివృద్ధి అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర సర్కారు కలెక్టర్లకు బాధ్యతలను అప్పజెప్పింది. అంతేకాకుండా బోధన ఆసుపత్రులకు గ్రామీణ గిరిజన గ్రామీణ ప్రాంతాలకు చెందిన రోగులను వచ్చేలా చూసే బాధ్యత కూడా కలెక్టర్లకు అప్పచెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 34 వైద్య కళాశాలలో అనుబంధ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న ఆధ్యాపక పోస్టులను కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ విధానంలో భర్తీ చేసేదాకా కీలక అంశాల పర్యవేక్షించాలని కలెక్టర్లకు సూచించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైద్య కళాశాలలో అనుబంధ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవా అని గుర్తించి ఆ సమస్యను పరిష్కరించేందుకు "మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ" (ఎంసిఎంసి) లో జిల్లా కలెక్టర్లను భాగ్యసామించేసింది ప్రభుత్వం. ఇందుకు కొత్తగా 276 జీవోను కూడా జారీ చేసింది ప్రభుత్వం. కలెక్టర్లకు తెలంగాణ సర్కారు అప్పగించిన చాలా ఉన్నప్పటికీ కొన్నింటిని పరిశీలించినట్లయితే బాధ్యతలు ఈ విధంగా ఉన్నాయి.

### కలెక్టర్లకు ప్రభుత్వం వైద్య కళాశాలలో అనుబంధ ఆస్పత్రులకు సంబంధించిన బాధ్యతలు :

వైద్య కళాశాలల్లో అధ్యాపకుల కొరతను సమీక్షించి, జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో వెంటనే భర్తీ చేయాలి. బోధనాస్పత్రుల్లో అందించే వైద్య సేవలు, నిర్వహించే సర్జరీలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలి. క్షేత్రస్థాయి వైద్యారోగ్య సిబ్బందితోపాటు, ఇతర విభాగాల సిబ్బందినీ ఇందులో భాగస్వాములను చేయాలి. వైద్య కాలేజీల అనుబంధ ఆస్పత్రుల్లో రోగులకు సేవలు, పారిశుద్ధ్యం, భద్రతను పర్యవేక్షిస్తూ చర్యలు చేపట్టాలి. ఆస్పత్రి అభివృద్ధి నిధులను పకడ్బందీగా వినియోగించి పనులు చేయాలి. మౌలిక సదుపాయాల మొదటి అంశంలో భాగం గా ప్రతీ కాలేజీలో అకడమిక్ భవనాలు, లెక్చర్ హాళ్లు, ల్యాబ్‌లు, హాస్టళ్లు, బోధనాస్పత్రుల్లో పడకల సంఖ్య, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, నీటి సరఫరా, శానిటేషన్ స్థితిని పరిశీలిస్తారు. రెండో అంశం మానవ వనరుల (హ్యూమన్ రిసోర్స్)లో భాగంగా.. అధ్యాపకులు, ఇతర సిబ్బంది పోస్టులు ఎన్ని? ప్రస్తుతం ఎంతమంది ఉన్నారన్నది గుర్తిస్తారు.మూడో అంశం అకడమిక్ కరిక్యులమ్‌లో భాగంగా.. జాతీయ వైద్య కమిషన్ నిబంధనల మేరకు బోధన ప్రణాళిక అమలు చేస్తున్నారా లేదా పరిశీలిస్తారు. నాలుగో అంశం విద్యార్థుల సంక్షేమం, సౌకర్యాల్లో భాగంగా.. మెడికోలకు కల్పిస్తున్న వసతి సౌకర్యం, పరిసరాల పరిశుభ్రత, వారి భద్రత, ర్యాగింగ్ నిరోధ చర్యలు, విద్యార్థులకు కౌన్సిలింగ్, మెడికోల ఫిర్యాదులపై స్పందన తీరు వంటివి పరిశీలిస్తారు.ఐదో అంశం ఆర్థికపరమైన అంశాల కింద.. అవసరమైన నిధులను లెక్కిస్తారు.ఆరో అంశం డిజిటల్ వ్యవస్థల్లో భాగంగా.. ముఖ గుర్తింపు ఆధారిత హాజరు అమలు, సీసీటీవీ, ఇంటర్నెట్ సౌకర్యం వంటి సౌకర్యాలపై దృష్టిని కేంద్రీకరిస్తారు. జిల్లా పాలనా యంత్రాంగమంతా కలెక్టర్ చేతుల్లోనే ఉండే నేపథ్యంలో.. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ బోధనాస్పత్రులను ఎక్కువగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం గ్రామాల నుంచి బోధనాస్పత్రులకు షటిల్ సర్వీస్ బస్సులను నడపాలి. బోధనాస్పత్రుల్లో ఔట్ పేషెంట్, ఇన్‌పేషెంట్ సంఖ్యను పెంచడంపై దృష్టి పెట్టాలి. ఉచితంగా అందించే ఆరోగ్యశ్రీ సేవలను వినియోగించుకోవాలి. ఆసిఫాబాద్ వంటి కొన్ని జిల్లాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలల విద్యార్థులకు బోధించేందుకు అవసరమైన మృతదేహాలు అందుబాటులో ఉండటం లేదు. ఈ నేపథ్యంలో కలెక్టర్లు సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకుని గుర్తు తెలియని మృతదేహాలు, ప్రమాద మృతుల దేహాలను వైద్య కళాశాలలకు అందించేలా చొరవ తీసుకోవాలి. బోధనాస్పత్రుల్లో రోగులకు అందిస్తున్న భోజనం ఎలా ఉంటోంది? కాంట్రాక్టర్లు డైట్ మెనూ పాటిస్తున్నారా అన్నది పర్యవేక్షించాలి. లోపాలు ఉంటే డైట్ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవచ్చు.

### 25 నుంచి తనిఖీలు

మౌలిక సదుపాయాల కొరత, ఇతర లోపాలపై జాతీయ వైద్య కమిషన్ ఇటీవల రాష్ట్రంలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సీఎం ఆదేశం మేరకు వైద్యారోగ్య శాఖ పది 'మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)'లను ఏర్పాటు చేసింది. ఈనెల 25 నుంచి 29 తేదీ మధ్య ఈ కమిటీలు విస్తృతంగా తనిఖీలు చేపడతాయి. మౌలిక సదుపాయాల కొరత, లోపాలు, సమస్యలపై కళాశాల వారీగా నివేదికలను రూపొందించి 30న ప్రభుత్వానికి అందజేయనున్నాయి. అలాగే కళాశాల వారీగా చేపట్టాల్సిన చర్యల (యాక్షన్ ప్లాన్)ను కూడా సూచించనున్నాయి. ప్రధానంగా ఆరు అంశాలపై కమిటీలు దృష్టిసారించనున్నాయి.










# బాధితుల ప్రాణాలకు మరింత భరోసా

## రిమ్స్ లో అందుబాటులోకి రానున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవనం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రమాదాల బారిన పడిన క్షేత్ర గాత్రులు పురుగుల మందు తాగిన వారు ఇతరత్ర పరిస్థితుల్లో రిమ్స్ కు ప్రాణాపాయ స్థితిలో వచ్చే బాధితుల ప్రాణాలకు మరింత భరోసా లంబించనుంది కేంద్రం రాజీవ్ గాంధీ వైద్య విజ్ఞాన సంస్థ రిమ్స్ కు 23 కోట్లతో మంజూరు చేసిన క్రిటికల్ కేర్ యూనిట్ పనులు గత ఏడాది జనవరిలో ప్రారంభించగా ప్రస్తుతం అన్ని హంగులతో నిర్మాణం పూర్తి చేసి భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది

జిల్లాలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకోవడం పరిపాటిగా మారింది ప్రాణాపాయ స్థితిలో వచ్చిన బాధితులకు ప్రస్తుతం రిమ్స్ లో ప్రధమ చికిత్స అందించి హైదరాబాద్ మహారాష్ట్ర లోని నాగపూర్ యూత్ మాల్ ప్రాంతాలకు రిఫర్ చేస్తున్నారు

మెరుగైన వైద్యం కోసం ఆ ప్రాంతాలకు వెళ్లాలంటే కనీసం ఆరు నుంచి పది గంటల సమయం పడుతుంది మార్గమధ్యంలోనే ఎందరో తమ విలమైన ప్రాణాలను పోగొట్టుకున్న వలసి వస్తుంది గతంలో ఒక ఐఏఎస్ అధికారితో పాటు పలువురు బాధితులు ఇలాగనే తమ ప్రాణాలను కోల్పోయిన ఘటనలు ఉన్నాయి క్రిటికల్ కేర్ కేంద్రం ప్రారంభం అయితే ఇలాంటి వారెందరో బాధితుల ప్రాణాలకు భరోసా లభిస్తుంది

### 23 కోట్లతో మంజూరు

క్రిటికల్ కేర్ కేంద్రం భవనం కోసం కేంద్ర ప్రభుత్వం 23 కోట్లు మంజూరు చేసింది 12.79 కోట్ల వ్యయంతో అన్ని హంగులతో భవన నిర్మాణం పూర్తి చేశారు 10.21 కోట్లతో అత్య ధూనిక పరికరాలను సరఫరా చేయనున్నారు

### పరిశీలించి స్వాధీనం చేసుకుంటాం

రిమ్స్ అనుబంధంగా నిర్మాణం పూర్తి అయిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని పరిశీలించి త్వరలో చేసుకుంటాం క్లిష్ట పరిస్థితుల్లో వచ్చే బాధ్యతలకు స్థానికంగా మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలను నిలబెట్టి వచ్చు



డాక్టర్ జై సింగ్ రాథోడ్ రిమ్స్ డైరెక్టర్ ఆదిలాబాద్

# వర్షాకాలంలో పిల్లలకు వచ్చే వ్యాధులపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి....


అమృత్ తెలంగాణ, నిర్మల్ జిల్లా ప్రతినిధి, వర్షాకాలంలో పిల్లలకు వచ్చే వ్యాధుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి సీనియర్ పిల్లల వైద్యునిపుణులు డాక్టర్ మురళీధర్, పేర్కొన్నారు డాక్టర్స్ డే సందర్భంగా ఆయన అమృత్ తెలంగాణతో మాట్లాడారు వర్షాకాలంలో సాధారణంగా పిల్లలకు జలుబు విరేచనాలు చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తెలిపారు ఇది కాకుండా తలనొప్పి జ్వరం మలబద్ధకం ఆకలి మందగించడం వంటి అనేక లక్షణాలు పిల్లల్లో కనిపిస్తాయి డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు కూడా వర్షాకాలంలోనే ఎక్కువగా నమోదు అవుతున్నాయి పిల్లల్లో ఈ లక్షణాలు కనిపిస్తే తల్లిదండ్రులు అజాగ్రత్తగా ఉండకూడదని వైద్యులను వెంటనే సంప్రదించి మెరుగైన చికిత్స తీసుకోవాలి వర్షాకాలంలో చిన్నారులకు ఫ్లూ వైరస్ ఫీవర్ డయేరియా టైఫాయిడ్ హైపటైటిస్ జాండీస్ (కామెర్లు ) శరీరం నొప్పిగా ఉండడం సర్వసాధారణం వర్షాకాలంలో దోమలు ఈగలు పెరుగుతాయి ఇవి ఆహారం మీద వాలడం వల్ల అనేక వ్యాధులు వ్యాపిస్తాయి వర్షాకాలంలో తేమ కారణంగా వైరస్ లూ బ్యాక్టీరియాలు కూడా వృద్ధి చెందుతాయి దీనివల్ల ఫ్లూ ఆస్తమా అలర్జీ వచ్చే అవకాశం ఉంది........



సీనియర్ పిల్లల వైద్యునిపుణులు డాక్టర్ మురళీధర్,

### ఈ వ్యాధుల నుండి పిల్లలను ఎలా రక్షించాలి........

వర్షం పడిన తర్వాత చాలాచోట్ల మురికి నీరు పేరుకు పోతుంది పిల్లలు నీటికీ ఎక్కువగా ఆకర్షితులు అవుతుంటారు చిన్న పిల్లలు దేనినైనా ఎక్కడైనా ముట్టుకొని అదే చేతి వేళ్లను నోటిలో పెట్టుకుంటారు అటువంటి పరిస్థితుల్లో వారు ఆనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను మురికి నీటిలో ఆడుకొనివ్వకూడదు ఇంటి చుట్టూ మురికి నీరు చేరకుండా చూసుకోవాలి పిల్లలకు బయటి ఆహారం తినిపించకండి పిల్లలు ఆడుకోవడానికి బయటకు వెళ్ళినప్పుడుల్లా నిండు చేతుల దుస్తులు ధరించాలి తద్వారా దోమలు కుట్టవు బట్టలు తడిస్తే వెంటనే మార్చుకోవాలి స్విమ్మింగ్ ఫుల్ లో పిల్లలను ఆడుకొని ఇవ్వకూడదు దీనితో పాటు పిల్లల నోటిలో వేళ్ళు పెట్టకుండా ప్రయత్నించండి ఇంట్లో లేదా బయట పిల్లలను నీటికి దూరంగా ఉంచండి పిల్లలు తడి బట్టలు అస్సలు ధరించకూడదు పిల్లలకి ఏదైనా సమస్య ఉంటే అస్సలు అజాగ్రత్త వహించకుండా వైద్యుడిని సంప్రదించాలి
















# ప్రాణి చిన్నది.... అని పెద్దది వ్యాధుల నివారణకు దోమలను అరికట్టే మార్గం




డాక్టర్ రాజేందర్ డిఎంహెచ్ఓ నిర్మల్ జిల్లా

అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా ప్రతినిధి రెండు అక్షరాల చిన్న ప్రాణి దోమ మనిషికి తెచ్చిపెట్టే ముప్పు మాత్రం చాలా పెద్దది ప్రధానంగా వర్షాకాలంలో అన్ని రకాల అంటూ వ్యాధులను ఒకరి నుంచి మరొకరికి చేరవేస్తూ వాటి వ్యాప్తి చేస్తూ ఆసుపత్రుల పలిజేస్తుంది చిన్న జాగ్రత్తలతో దోమ భారీ నుంచి బయటపడొచ్చు నీటి నిల్వ ప్రాంతాల్లోనే దోమలు అభివృద్ధి చెందుతాయి అవి నీటిలో పెట్టిన గుడ్లు వాతావరణం వేడితో మూడు రోజుల్లో లార్వా లుగా బయటకు వచ్చి అన్ని రకాల ప్రాణాంతక వ్యాధులు దోమల వల్లే వ్యక్తి చెందుతాయి రోగాల ముప్పు దోమకాటు వల్ల ప్రధానంగా మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా బోదకాలు ప్రబులుతాయి ఈ వ్యాధి నుంచి వారి దోమలు కాటేసిన అనంతరం ఇతరులను కుడితే ఆ వ్యాధి వైరస్ వారిలో వృద్ధి చెందుతుంది ఈ వ్యాధి లక్షలాన్ని దాదాపు ఒకే రకంగా ఉంటాయి

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవి

ఆవాస ప్రాంతాల వద్ద ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

వీలైతే దోమతెరలను వాడి రక్షణ పొందవచ్చు

పరిసరాల్లో నీటి నిల్వ గుంతలుంటే పూడ్చివేయాలి

ఇండ్లలో నీ కూలర్లు లో ఎప్పటికీ కప్పుడు నీళ్లను మార్చేస్తూ ఉండాలి

-వీలైతే ఇళ్లలో దోమల నివారణ పొగ పెట్టుకోవచ్చు ఇందులో మార్కెట్లో వివిధ రకాల అగరబత్తులు అందుబాటులో ఉన్నాయి

చిన్నపిల్లలను పడుకో పెట్టినప్పుడు కాళ్లు చేతులకు దోమల నివారణ క్రీములను ఉపయోగించవచ్చు

### శుభ్రత పాటించాలి

దోమల వల్ల వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందడానికి పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి పరిష్కారంలో నీటి నిల్వ గుంతలు పిచ్చి మొక్కలు లేకుండా చూసుకోవాలి అవస్థకు గురైతే వెంటనే సమీపంలోని ఆస్పత్రిలో సకలలో సంప్రదించాలి డాక్టర్‌లిరాజేందర్, డిఎంహెచ్ఓ నిర్మల్

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ కి...మైక్రో బయాలజీ ఎండి పట్టా...

- చదువుకు వయసుతో పనిలేదు
- అందరికీ ఆదర్శం డాక్టర్ హరీష్ రాజ్
- పట్టుదలతో చదివితే సాధించనిది లేదు
- పట్టుదల ఉంటే దేన్నైనా సాధించవచ్చు
- ఇటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తూనే అటు ఎండి మైక్రో బయాలజీ పూర్తి
- వైద్యశాస్త్రంలోని మొదటిసారి

మంచిర్యాల్: మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఇటీవల మైక్రొబయోలోజిలో ఎండి పట్టా పొందారు. వైద్యశాస్త్రంలోనే మొట్టమొదటిసారిగా అటు ఉద్యోగం ఇటు పట్టా పొందడం అనేది హరీష్ రాజ్ సాధించిన ఘన విజయం. హరీష్ రాజ్ ఇప్పటివరకు పలు జిల్లాలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిగా పనిచేశారు.

మంచిర్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ తల్లిదండ్రులు: తల్లి దివంగత. మంగమ్మ,తండ్రి: దివంగత అమర్ సింగ్ భార్యబీ పద్మ, గృహిణి

పిల్లలు. డాక్టర్ మౌనిక కుమార్తె, వైద్యాధికారి. ?వీరన్న అల్లుడు బ్యాంకు అధికారి విహాన్ అగస్టిన్ మనవడు 3 సంవత్సరాలు ఉన్నారు. ?వికాస్ రాజ్ కొడుకు, సాఫ్ట్‌వేర్ వేర్ పూజ కోడలు.ఆనందం మనవడు 8 నెలలు ఉన్నారు. ?డాక్టర్ ప్రేమ్ రాజ్ కొడుకు, ఆర్‌బిఐ గ్రేడ్ బి ఆఫీసర్ ,దీపిక కోడలు సామ్ మనవడు 8 నెలల వయస్సు లో కుటుంబ సభ్యులు ఉన్నారు.ఒకటి నుంచి మూడో తరగతి వరకు ఆయన సొంత గ్రామమైన మత్తుమ్ తాండాలో చదివారు నాలుగో తరగతి నుంచి పదవ తరగతి వరకు హనుమకొండ లోని ప్రైమరీ స్కూల్ మార్కెట్ లక్ష వరంగల్ లో పూర్తి చేశారు బిజేఆర్ లకడికాపూల్ ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. అంతేకాకుండా కేడీసీ కాలేజ్ హనుమకొండలో బీఎస్సీ పూర్తి చేశారు. 1985 సంవత్సరంలో కాకతీయ మెడికల్ కళాశాల వరంగల్ లో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. దీనితోపాటు ఆయన ఉద్యోగం చేస్తూ వైద్యుడిగా పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు వైద్య సేవలు అందించారు 2012 నుంచి 2015 వరకు కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్ లో ఎండి మైక్రో బయాలజీ చదవగా జూన్ 2025 లో మైక్రో బయాలజీలో పట్టా పొందారు. ఇప్పటివరకు ఎవరు సర్వీసులో కూడా కనివిని ఎరగని రీతిలో మంచిరాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ పట్టా తీసుకోవడం చరిత్రలో మొదటిసారి. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆరోగ్య జ్యోతి తో మాట్లాడుతూ ఎండి పట్టా పొందటం జరిగిందని చెప్పారు.పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు వైద్యసేవలందించాలనే ఉద్దేశంతో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయా అస్పత్రిలో వైద్యునిగా ఎన్నో రకాల సేవలు అందించినట్టు ఆయన వివరించారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిక కూడా అనేక రకాల వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. (ఎండి మైక్రో బయాలజీ)లో పట్టా పొందటం ఎంతో సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



మంచిర్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్

















# 10 క్యాన్సర్ లక్షణాలు... వీటిలో ఏది కనిపించినా నిర్లక్ష్యం చేయకండి

**ప్రారంభంలో క్యాన్సర్‌ను గుర్తిస్తే కోలుకునే అవకాశాలు ఎక్కువ**

**క్యాన్సర్ అనే పదం వింటే చాలు ఒక రకమైన ఆందోళన మనలో కలుగుతుంది.**

**ఇది ప్రాణాలు తీసే అత్యంత ప్రమాదకరమైన వ్యాధి అని చాలా మంది భావిస్తుంటారు.**

**కానీ, 1970 కాలం నుంచి ఈ వ్యాధి బారిన పడిన వారు కోలుకుంటున్న రేటు మూడింతలు పెరిగింది.**

**ప్రారంభంలోనే ఈ వ్యాధిని గుర్తించడమే దీనికి కారణం.**

**వాస్తవంగా చాలా రకాల క్యాన్సర్లు తీవ్రంగా ముదరకముందే గుర్తించి చికిత్సను తీసుకోవడం ద్వారా రోగులు ప్రాణాలతో బయటపడుతున్నారు.**

**సమస్యేంటంటే ఈ వ్యాధి సోకిన చాలా మంది డాక్టర్లు చెప్పే మాటలు సరిగా వినిపించుకోవడం లేదు.**




అమృత్ తెలంగాణ న్యూస్ : ఈ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించగలిగే కొన్ని రకాల లక్షణాలను కూడా రోగులు పట్టించుకోవడం లేదు. క్యాన్సర్ రీసెర్చ్ యూకే అనే సంస్థ చేపట్టిన అధ్యయనంలో, బ్రిటన్‌లో సగం కంటే ఎక్కువ మంది క్యాన్సర్ ఉనికిని సూచించే లక్షణాలలో ఒకదానితో బాధపడుతున్నారని తెలిసింది. కానీ, కేవలం 2 శాతం మంది మాత్రమే తమకు వ్యాధి ఉన్నట్లు అనుకుంటున్నారని, మూడొంతుల మందికి పైగా ప్రజలు ఈ ప్రమాద సంకేతాలను పట్టించుకోవడం లేదని క్యాన్సర్ రీసెర్చ్ యూకే అధ్యయనం పేర్కొంది.

**లక్షణాలను పట్టించుకోకుండా ఉండి, డాక్టర్ల వద్దకు వెళ్లడం లేదని తెలిపింది.**

"హైపోకాండ్రియాక్స్‌గా ఉండేలా ప్రజలను ప్రోత్సహించకూడదని చాలామంది అనుకుంటుంటారు. కానీ, డాక్టర్ వద్దకు వెళ్లేందుకు ఇబ్బంది పడే వారితోనే సమస్య.

ఎందుకంటే, వారు డాక్టర్ వద్దకు వెళ్లడాన్ని టైమ్ వేస్ట్‌గా, ఆరోగ్య వ్యవస్థలోని వనరులను వారు అనవసరంగా వాడుతుంటారని భావిస్తుంటారు" అని యూనివర్సిటీ కాలేజీ లండన్‌లోని రీసెర్చర్, పరిశోధనా ప్రముఖ రచయిత కత్రినా విటేకర్ అన్నారు.

**క్యాన్సర్ లక్షణాలను వారు పట్టించుకోకుండా వదిలేస్తుంటారు.**

ప్రజలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చూపుతోన్న అమెరికన్ క్యాన్సర్ సొసైటీ సూచిస్తోన్న 10 రకాల క్యాన్సర్ లక్షణాలను బీబీసీ ముండో వివరించేందుకు ప్రయత్నించింది.

**అవేంటో మనం ఇక్కడ తెలుసుకుందాం..**

మందు తాగకున్నా లివర్‌లో ఆల్కాహాల్... ఆ వైద్య విద్యార్థినికి ఎందుకిలా జరిగింది?

4 సెప్టెంబర్ 2023

పేగు సంబంధ సమస్యలు పార్కిన్సన్స్‌కు ముందస్తు సంకేతమా?

2 సెప్టెంబర్ 2023

కొందరికి రాత్రి పూట ఎక్కువసార్లు మూత్రం వస్తుంది, ఎందుకు? పరిష్కారమేంటి?

1. **అతిగా బరువు తగ్గిపోవడం**

క్యానర్స్ ఉన్న చాలా మంది ఒకానొక సమయంలో బాగా బరువు తగ్గిపోతుంటారు.

ఐదు లేదా అంతకంటే ఎక్కువ కేజీలు బరువు తగ్గిపోవడాన్ని క్యాన్సర్ తొలి సంకేతంగా చూడొచ్చు.

పాంక్రియాస్, కడుపు, ఊపిరితిత్తుల క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్ వచ్చినప్పుడు ఇలా జరుగుతూ ఉంటుంది.

2. **జ్వరం**

క్యాన్సర్ వచ్చిన రోగుల్లో జ్వరమనేది సాధారణ లక్షణం. క్యాన్సర్ పుట్టిన దగ్గర్నుంచి ఇతర అవయాలకు, శరీర భాగాలకు వ్యాప్తి చెందేటప్పుడు జ్వరం వస్తూ ఉంటుంది.

క్యాన్సర్ ఉన్న ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో జ్వరం బారిన పడతారు.

ముఖ్యంగా క్యాన్సర్, దాని చికిత్సలు రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం చూపుతుంటాయి. ఈ ప్రభావంతో క్యాన్సర్ ఉన్న రోగులు జ్వరం బారిన పడుతూ ఉంటారు.

**లుకేమియా లేదా లింఫోమా వంటి వాటికి జ్వరం ప్రాథమిక లక్షణం.**

3. అలసట

క్యాన్సర్ లక్షణాల్లో ఒకటి అలసట. ఇది విపరీతంగా ఉంటుంది. విశ్రాంతి తీసుకున్నా కూడా అలసట నుంచి బయటపడలేరు.

క్యాన్సర్ పెరుగుతుందనే దానికి ఇది ప్రధాన సంకేతంగా ఉంటోంది.

లుకేమియా లాంటి కొన్ని క్యాన్సర్లలో అలసటే తొలి లక్షణంగా ఉంటోంది.

పెద్ద పేగు లేదా కడుపు క్యాన్సర్లు రక్తహీనతకు కారణమవుతాయి. ఆ సమయంలో కూడా అలసట అనేది సాధారణం.

అస్పర్టేమ్ : టూత్‌పేస్ట్ నుంచి కోక్ వరకు... అనేక పదార్థాల్లో ఉండే ఈ చక్కెరతో క్యాన్సర్ వస్తుందా, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏం తేల్చింది?

క్యాన్సర్ రోగులకు గుడ్ న్యూస్... కీమో థెరపీకి బదులుగా సరికొత్త టాబ్లెట్

క్యాన్సర్: సర్జరీ తర్వాత కీమో థెరపీ అవసరమేనా? ఈ రక్త పరీక్ష చెప్పేస్తుంది

4. శరీరంలో మార్పులు

**చర్మ క్యాన్సర్లతో పాటు, కొన్ని ఇతర క్యాన్సర్లు కూడా శరీరంలో మార్పులకు కారణమవుతాయి.**

ఈ సంకేతాలు, లక్షణాల్లో కొన్ని:

శరీర రంగు నల్లగా మారిపోవడం(హైపర్‌పిగ్మెంటేషన్)

శరీర రంగు, కళ్లు పసుపు పచ్చగా మారడం(జాండిష్)

చర్మం ఎర్రగా మారడం, దురద రావడం

బాగా జుట్టు పెరగడం

ప్రేగు, మూత్రాశయ తీరులో మార్పులు

5. ప్రేగు, మూత్రాశయ తీరులో మార్పులు

**మలబద్ధకం, డయేరియా, ఎక్కువ కాలం పాటు మలంలో మార్పులు పెద్దపేగు క్యాన్సర్‌కు సంకేతాలు కావొచ్చు.**

మూత్రానికి వెళ్లేటప్పుడు నొప్పి రావడం, మూత్రంలో రక్తం పడటం, మూత్రాశయ తీరులో మార్పులు అంటే పదే పదే మూత్రానికి వెళ్లాలనిపించడం లేదా తక్కువగా వెళ్లడం వంటివి బ్లాడర్ లేదా ప్రొస్టేట్ క్యాన్సర్లకు సంబంధించి ఉండొచ్చు.

6. **గాయాలు మానకపోవడం**

పుట్టుమచ్చలు పెరిగి, వాటి నుంచి రక్తం కారడం చర్మ క్యాన్సర్ లక్షణాలని చాలా మందికి తెలుసు.

కానీ, చిన్న చిన్న గాయాలైనా ఎక్కువ కాలం మానకపోవడం కూడా క్యాన్సర్‌కు సంకేతాలని మనం తెలుసుకోవాలి.

నాలుగు వారాల కంటే ఎక్కువ కాలం చిన్న గాయాలు మానకపోతే వాటిపై దృష్టిపెట్టాలి.నోటి క్యాన్సర్ వల్ల నోట్లో పుండు కూడా త్వరగా మానదు.

మీ నోట్లో దీర్ఘకాలం పాటు ఏదైనా మార్పులు కనిపిస్తే, వెంటనే డాక్టర్‌ను లేదా డెంటిస్ట్‌ను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి.

పురుషాంగం లేదా యోనిపై పుండ్లు కూడా ఇన్‌ఫెక్షన్‌కు లేదా ప్రారంభ దశలోని క్యాన్సర్‌కు సంకేతాలు.

డాక్టర్ల దగ్గరికి వెళ్లి, వీటిని చూయించుకోవాలి.

బ్రా వేసుకోకపోతే రొమ్ములు సాగిపోతాయా? పెద్ద రొమ్ములు ఉంటే సమస్యా?

**బ్రెస్ట్ క్యాన్సర్: అక్కడ నివసించిన వారి వారసులకు క్యాన్సర్ వస్తుందా?**

క్యాన్సర్ కారణాలు ఏమిటి? ముందుగా గుర్తించడం ఎలా? చికిత్సలు ఏమున్నాయి?

7. **రక్తస్రావం**

ఒకవేళ మలంలో రక్తం పడితే, అది పెద్ద పేగు క్యాన్సర్‌కు లేదా మల క్యాన్సర్‌కు సంకేతం కావొచ్చు.ఎండోమెట్రియంకి చెందిన గర్భాశాయ క్యాన్సర్ వల్ల విపరీతమైన రక్తస్రావం కూడా అవుతుంది.మూత్రంలో రక్తం కనిపించడం బ్లాడర్ లేదా కిడ్నీ క్యాన్సర్‌కు సంకేతం.

చనుమొనల నుంచి రక్తం కారడం రొమ్ము క్యాన్సర్ లక్షణాల్లో ఒకటి.

8. **శరీరంలో ఏదైనా భాగం గట్టిగా మారిపోవడం**

చర్మంలో మార్పుల ద్వారా మనం చాలా క్యాన్సర్లను గుర్తించవచ్చు.

ఈ క్యాన్సర్లు ముఖ్యంగా రొమ్ముల్లో, వృషణాలు, గ్రంథులు, కణజాలల్లో ఏర్పడుతుంటాయి.

క్యాన్సర్‌ను ప్రారంభంలో లేదా చివరి దశలో గుర్తించే సంకేతాల్లో ఒకటి ఏదైనా శరీర భాగం గట్టిగా మారిపోవడం.

క్యాన్సర్ రోగులకు రూ.15 లక్షలు సాయం చేసే ఈ పథకం గురించి తెలుసా? పేగు క్యాన్సర్ గుర్తించడమెలా, దీని లక్షణాలు ఎలా ఉంటాయి?

గాలి కాలుష్యంతో ఊపిరితిత్తులకు క్యాన్సర్.. పొగ తాగకపోయినా క్యాన్సర్ రావడానికి కారణం ఇదే..

, "క్యాన్సర్: మనం పట్టించుకోని 10 లక్షణాలు... వీటిలో ఏది కనిపించినా నిర్లక్ష్యం చేయకండి", వ్యవధి 3,56

03:56

మనం పట్టించుకోని 10 లక్షణాలు... వీటిలో ఏది కనిపించినా నిర్లక్ష్యం చేయకండి

9. **మింగడం కష్టమవ్వడం**

ఆహారాన్ని మింగడం లేదా నీటిని తాగడం వంటి వాటిల్లో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, అవి అన్నవాహిక క్యాన్సర్‌కు, కడుపు క్యాన్సర్‌కు లేదా గొంతు క్యాన్సర్‌కు సంకేతంగా చూడొచ్చు.

10. **విపరీతమైన దగ్గు లేదా గొంతు బొంగురుపోవడం**

విపరీతంగా దగ్గు రావడం కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు సంకేతం.

మూడు వారాలకు మించి దీని వల్ల ఇబ్బంది పడుతుంటే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

స్వరపేటిక లేదా థైరాయిడ్ గ్రంథిలో క్యాన్సర్‌కు గొంతు బొంగురుపోవడం కూడా ఒక లక్షణంగా ఉంటుంది.

అయితే, పైన పేర్కొన్న ఈ లక్షణాలు క్యాన్సర్ వ్యాధికి సంబంధించినవే కాకపోవచ్చు.

ఇతర కారణాల వల్ల కూడా ఈ సమస్యలు వస్తుంటాయి. అయితే, ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించాలి.



















# ఫార్మసీలో ఈ ఏడాది పాత ఫీజులే....

## న్యాయ సలహా మేరకు ప్రభుత్వం నిర్ణయం ... వచ్చే ఏడాది కాలేజీల ఆదాయ వ్యయాలను . సమగ్రంగా పరిశీలించాకే పెంపునకి అనుమతి ....



తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఫార్మసీ ఇతర వృత్తి విద్య కోర్సులకు పాత ఫీజులే కొనసాగుతున్నాయి ఈ ఏడాది ఫీజులను పెంచకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది వాస్తవానికి మూడేళ్లకోసారి వృత్తి విద్య కోర్సుల ఫీజులను సవరించాల్సి ఉంటుంది ఈ మేరకు ప్రస్తుత (2025. 26 ) విద్యా సంవత్సరం నుంచి కొత్త ఫీజులు అమల్లోకి రావాలి దీనిపై కాలేజీల నుంచి ప్రతిపాదనలు స్వీకరించిన తెలంగాణ ప్రవేశాలు రుసుములు నియంత్రణ మండలి (టిఏఎఫఆర్సీ) ప్రభుత్వానికి సిఫార్సులు కూడా అందజేసింది హైదరాబాదులోని అనేక ఇంజనీరింగ్ కాలేజీలో భారీగా ఫీజులు పెంచాలంటూ ప్రతిపాదనలు సమర్పించాయి ఇప్పటికే ఇంజనీరింగ్ కాలేజీల్లో వార్షికంగా కరిష్ట ఫీజు రూ1. 62 లక్షల వరకు ఉండగా తాజా ప్రతిపాదనలో ఇది 2. 20 లక్షలకు చేరింది రూ లక్ష ఫీజు ఉన్న కొన్ని కాలేజీలు చూపిన ఆదాయ వ్యయాల మేరకు ప్రభుత్వానికి సిఫార్సు పంపడం తప్ప కాలేజీలో దరఖాస్తుల్లో వాస్తవాలను నిర్ధారించుకునే అధికారం టీఏఎఫ్ఆర్సికి లేదు ఈ ఫీజు ప్రతిపాదనలపై గతంలోనే సమీక్షించిన ముఖ్యమంత్రి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు ప్రస్తుతమున్న ఫీజులే విద్యార్థులకు భారంగా ఉన్నందున మరింత పెంచలేమని స్పష్టం చేశారు ఏడాది ఆలస్యమైనా సరే కాలేజీల ఆదాయ వ్యయాలను క్షుణ్ణంగా పరిశీలించాకే ఫీజుల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు అయితే ఫీజులు పెంచకుండా ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభిస్తే కాలేజీల యాజమాన్యాలు కోర్టులను ఆశ్రయించవచ్చని ఉన్నతాధికారులు సీఎం నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష లో ప్రస్తావించారు దీనితో న్యాయ సలహా తీసుకొని ముందుకు వెళ్లాలని సీఎం సూచించారు.

సీఎం సూచన మేరకు సమీక్ష అనంతరం విద్యాశాఖ ఉన్నతాధికారి హైకోర్టుకు వెళ్లి అడ్వకేట్ జనరల్ తో చర్చించారు ఫాలో ఇంజనీరింగ్ కాలేజీలు సిఎఎస్ఈ సీట్ల పెంపునకు ప్రభుత్వ అనుమతించకపోవడంపై హైకోర్టును ఆశ్రయించగా ఈ నిర్ణయాధికారం రాష్ట్ర ప్రభుత్వానిదేనని కోర్టు స్పష్టం చేసిన అంశం ఈ సందర్భంగా ప్రస్తానకు వచ్చినట్టు తెలిసింది ఈ మేరకు ఫీజుల పెంపు వాయిదా పైన ప్రభుత్వానికి అధికారం ఉ ంటుందని న్యాయా నిపుణులు పేర్కొన్నట్లు సమాచారం అధికారులు ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో ఈ ఏడాది పాత ఫీజులనే కొనసాగించాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది మొత్తానికి ఫీజుల పెంపుపై ఓ స్పష్టత రావడంతో ఎఫ్ సెట్ కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదలకు అధికారులు ముందుకొచ్చారు

# జిల్లా ఆరోగ్య వ్యవస్థపై సమీక్ష

## నిర్వహించిన రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : జిల్లా పర్యటనలో భాగంగా నిర్మల్‌కు విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ డా. ఆయేషా మస్రత్ ఖానం కు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ లు కలెక్టర్ ఛాంబర్ లో పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య వ్యవస్థ, నూతనంగా ప్రారంభించిన ఆరోగ్య కార్యక్రమాలు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, అలాగే భవిష్యత్‌లో చేపట్టవలసిన అంశాలపై సమగ్రంగా చర్చించారు.

# మహిళలకు మెరుగైన వైద్య సేవలు

## దేవిబాయి క్రిటికల్ కేర్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మల్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి: దేవిబాయి క్రిటికల్ కేర్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మల్ డాక్టర్ చంద్రిక, స్త్రీ వైద్య & సంతాన సాఫల్య చికిత్స నిపుణురాలు డాక్టర్స్ డే సందర్భంగా అమృత్ తెలంగాణతో ఆమె మాట్లాడుతూ మహిళల కోసం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యుల దినోత్సవం సందర్భంగా అమృత్ తెలంగాణతో మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన కొన్ని రకాల కారణాల వల్ల సంతానము కలగకపో వడంతో మహిళలు మానసికంగా కృంగిపోతు న్నారని సంతానం లేని మహిళలకు సరైన సంతానం కలగకపోవడానికి కారణాలను వైద్య పరీక్షల ద్వారా తెలుసుకొని వారికి సరైన వైద్యం అందించి సంతానం లేక బాధపడుతున్న ఎందరో మహిళలకు సంతాన సాఫల్యాన్ని అందిస్తూ వారి యొక్క మన్ననాలను పొందుతున్నామని అదేవిధంగా మహిళలకు సంబంధించిన వ్యాధులకు మా ఆస్పత్రి నందు ప్రతిరోజు వైద్య సేవలు అందిస్తున్నామని గర్భిణీలు బలమైన ఆహారం తీసుకుంటేనే తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని తల్లి బలమైన ఆహారంతో పాటు న్యూట్రిషన్ తీసుకోవడం వల్ల అనేమీయ తగ్గిస్తూ బిడ్డల ఎదుగుదలకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న కోడిగుడ్లు పాలు తీసుకోవడంతో పాటు గర్భిణులు ఆకుకూరలు ఎక్కువగా



డాక్టర్ చంద్రిక, స్త్రీ వైద్య & సంతాన సాఫల్య చికిత్స నిపుణురాలు

తీసుకోవడం శ్రేయస్కరమని తెలిపారు గ్రామాల్లో ఆశ కార్యకర్తలు తెలియజేసిన విధంగా గర్భిణులు స్వల్పమైన వ్యాయమం చేయడం ద్వారా సాధారణ ప్రసవానికి అవకాశం ఉంటుందని తెలిపారు




















# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి వర్షాకాలంలో సంక్రమించితే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ఆర్ ముఖేష్ అన్నారు అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆయన అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక తో మాట్లాడాడు వర్షాలతో ఎక్కువ నీరు నిల్వ ఉండడం ద్వారా ఉంటుందని నివాస ప్రాంతాల్లో మురికి నీరు నిల్వ కుండ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు తద్వారా దోమలు దారి చేరవని డెంగు మలేరియా లాంటి రానంతక వ్యాధులు సోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు డెంగు వ్యాధి అనేది దోమల ద్వారా వ్యాప్తి చెందే భయంకరమైన వ్యాధి అని అన్నారు డెంగ్యూ వ్యాధి వచ్చిన రోగిని కుట్టిన దోమ మరొకరిని కుట్టిన ఈ వైరస్ వ్యాప్తి చెందుతుంది అన్నారు ప్రస్తుతం వర్షాలు పడుతుండటం దోమల వల్ల బెడద ఎక్కువ ఉంటుందని ఈ కాలంలో డెంగ్యూ వేగంగా వ్యాప్తి చెందుతుందని ఈ వ్యాధి లక్షణాలు ఎక్కువ ఉంటుందని ప్రతి ఒక్కరు తెలుసుకోవడం మంచిదన్నారుఈ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయో ప్రతి ఒక్కరు తెలుసుకోవడం మంచిదన్నారు




డాక్టర్ ముఖేష్ MD జనరల్ ఫిజీషియన్
కల్పన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మల్

## డెంగు లక్షణాలు

డెంగు లక్షణాలు ప్రధానమైనది విపరీతంగా తలనొప్పి తల భారం మారుతుంది సోకిన వారికి జ్వరం వస్తూ పోతూ ఉంటుంది ఒకసారి జ్వరం తీవ్రత 104 డిగ్రీల సంతానము ఫారిన్ హిట్ వరకు పెరుగుతుంది ఇలా తరచూ జరుగుతుంటే వెంటనే డాక్టర్ను సంప్రదించాలి ఎందుకంటే ఆ జరం డెంగ్యూ కి దారి తీయొచ్చు వ్యాధి సోక్తే కీళ్లు నొప్పులు కండరాల నొప్పులు ఎక్కువగా ఉంటాయి రక్తస్రావం అనేది డెంగ్యూ లక్షణాల్లో ప్రధాన మైన స్థాయిగా పరిగణించవచ్చు డింగ్ ఉంటే ముక్కు నుంచి రక్తస్రావం జరుగుతుంది వ్యాధి తీర్వసాయికి చేరుకున్నప్పుడు ఈ రక్త స్రావం అధికంగా ఉంటుంది అలాంటి సందర్భంలో వ్యాధిగ్రస్తులు చనిపోయే అవకాశం ఉంటుంది వాంతులు వికారం నోరు ఎండి పోతుంది మాటిమాటికి దాహం వేస్తుంది అలాగే కడుపులో కాస్త నొప్పిగా వికారంగా ఉండటం వాంతి అవుతున్నట్లు అనిపిస్తుంది ఒకవేళ ఈ లక్షణాలు గనుక ఎవరైతే ఉంటే వెంటనే వైద్యుని సంప్రదించడం మేలని వ్యాధి ఉందో లేదో నిర్ధారణ చేసుకోవాలని సూచించారు ఎందుకంటే తెల్ల రక్త కణాలు సంఖ్య బాగా తగ్గిపోతుందని అలా జరిగితే ప్రాణానికి ప్రమాదం అని తెలిపారు నివారణ చర్యలే మార్గం

# ఎక్కువగా పెయిన్ కిల్లర్స్ తీసుకోవద్దు

## డాక్టర్ ఎన్ శ్రీకాంత్ అర్థపెడిక్ ఎముకలు కీళ్ల ప్రత్యేక నిపుణులు వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బైంసా

అమృత్ తెలంగాణ బైంసా న్యూస్ సాధారణంగా వయసు పైబడిన వృద్ధులు కీళ్ల నొప్పులు మోకాళ్ళ నొప్పులు సాధారణంగా వస్తాయి వీటి ఉపశమనానికి పెయిన్ కిల్లర్స్ వాడుతుంటారని అవి ఎక్కువగా వాడకూడదని ఆర్తోపెడిక్ ఎముకల కీళ్ల నిపుణులు డాక్టర్ ఎన్ శ్రీకాంత్, అన్నారు డాక్టర్స్ డే సందర్భంగా ఆయన అమృత్ తెలంగాణతో మాట్లాడారు గ్రామాల్లో కీళ్ల మోకాళ్ల నొప్పుల చికిత్సకు ఆర్ఎంపీలను సంప్రదించి ఉపశమనం కోసం పెయిన్ కిల్లర్స్ ఇంజక్షన్ ఇవ్వడం గ్లూకోజ్ పెట్టడం జరుగుతుంది వీటిని మోతాదుకు మించి వాడకూడదు ఎక్కువ డ్రగ్స్ తీసుకోవడంతో బొక్కలు బలహీనపడతాయి.... యువత ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి నేటి యువత ప్రమాదాల బారిన ఎక్కువగా పడుతున్నారు ఎక్కువగా మద్యం తాగి వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి దీంతో ఆస్పత్రుల పాలై మంచాన పడుతున్నారు అంగవైకల్యంతో తమ జీవితాన్ని అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నారు యువత వీటి నుండి బయటపడి రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షితమైన ప్రయాణం చేయాలి




ఆర్థోపెడిక్ ఎముకల కీళ్ల నిపుణులు
డాక్టర్ ఎన్ శ్రీకాంత్,


# బస్తీ దవాఖానాల్లో నూతన వైద్యుల నియామకం

కంటేశ్వర్ :అమృత్ తెలంగాణ: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలోని బస్తీ దవాఖానాల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు. గతంలో జరిగిన నియామకాల్లో నాగారం, ఖానాపూర్ బస్తీ దావకానలలో ఇద్దరు రాజీనామా చేయగా, ఇంకొకటి బోధన్ లో నూతనంగా మంజూరు అయినది కాగా మొత్తం మూడు వైద్యాధికారుల పోస్టులకు ముగ్గురిని ఎంబిబిఎస్ అర్హత గల వారిని నియమించినట్లు తెలిపారు. వీరిలో డాక్టర్.రేణి మనీష్ కుమార్ గారిని (ఖానాపూర్) , డాక్టర్ టి ఆర్ శ్రావణ లక్ష్మి (బోధన్) డాక్టర్ మహమ్మద్ షాదాబ్




(నాగారం) బస్తీధవాకానాలలో పనిచేసే విధంగా నియామక పత్రాలు అందజేసినట్లు వైద్యాధికారిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రమం తప్పకుండా ప్రతిరోజు విధులకు హాజరవుతూ సమయపాలన పాటించాలని సూచించారు. బస్తీ ధవాకానకు వచ్చే వారు ముఖ్యంగా పేద ప్రజలు ,కూలీలు మురికివాడల్లో నివసించే ప్రజలని వారి ఆరోగ్యం కోసం పాటుపడాలనీ ఈ సందర్భంగా తెలియజేశారు.










# ముఖ హాజరు వేయాల్సిందే!

## జూలై 1 నుంచి ముఖ ఆధారితంగా లబ్ధిదారులకు పౌష్టికాహారం
## కేంద్ర మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ
## సిద్ధమవుతున్న ఐసీడీఎస్ అధికారులు,........

అమృత్ తెలంగాణ దేశవ్యాప్తంగా అంగన్‌వాడీ సేవల్లో సమూల మార్పులకు కేంద్ర శిశు, సంక్షేమ మంత్రిత్వశాఖ శ్రీకారం చుట్టింది. జూలై 1వ తేదీ నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో ముఖ ఆధారిత గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్)ను ఆచరణలోకి తీసుకురానుంది. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందజేసే పౌష్టికా హారం పక్కదారి పట్టకుండా పారదర్శకతకు పెద్దపీట వేసేలా కేంద్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం తీసుకుంది.



లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేసేటప్పుడు, ఆహార పంపిణీ సమయంలో ముఖ గుర్తింపు తప్పనిసరి కానుంది. పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా అమలు చేయనున్నారు. జిల్లాలో పది సీడీపీవో ప్రాజెక్టుల కార్యాలయాల పరిధిలో 2,225 కేంద్రాల్లో మొత్తం 1,24,078 మంది అంగన్‌వాడీ సేవలను పొందుతున్నారు. గర్భిణులు 7,669 మంది, బాలిం తలు 10,315 మంది, ఆర్నెళ్లలోపు చిన్నారులు 8,989 మంది, 7 నెలలు నుంచి 36 నెలల వయస్సు కలిగిన చిన్నారులు 48,810 మంది, 3 నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులు 48,295 మంది సేవలు పొందుతున్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో నూతన విధానం అమలుకు కసరత్తు చే స్తున్నారు. ఇప్పటికే కేంద్రాలకు పంపిణీ చేసే కోడిగుడ్లపైనే వారానికి ఒక ముద్రతో సరఫరా చేస్తున్నారు. అంగన్‌వాడీ టీచర్ల, ఆయాలకు వేతనాలు పెంపుదలతో వారిలో జవాబుదారీ తనం పెంచడానికి ఈ విధానం దోహదం చేయనుంది.

### ఇప్పటి వరకు ఆ రెండు యాప్‌ల్లోనే..

ప్రస్తుతం బాల సంజీవని యాప్‌లో రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, మూడు ఏళ్లలోపు చిన్నారుల ముఖ గుర్తింపు నమోదు చేస్తున్నారు. తొలుత కేంద్ర పర్యవేక్షణ లోని పోషణ్ ట్రాకర్ యాప్‌లోనే దాన్ని నమోదు చేసి, బాలసంజీవిని యాప్‌లో ఫొటోతో సహా నమోదవుతుం డ డంతో క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులుండవని భావిం చినా సర్వర్లు మొరాయించడంతో పాత విధానంలో చేయా ల్సిన రావడంతో ఇప్పుడు తాజాగా ఫేస్ ఫేస్ రికగ్నిషన్ విధానంకు నాంది పలికారు. దీంతో సరుకుల పంపిణీ అస లైన లబ్ధిదారులకు చేరతాయి. గర్భిణులు, బాలింతలు, చిన్నా రులకు పోషకాహారం పంపిణీ ఏ మేర జరుగుతుందో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల నుంచి పర్యవేక్షించడం సులభం కానుంది. కొన్ని కేంద్రాల్లో ఇప్పటికే ప్రయోగాత్మకంగా నమోదు ప్రక్రియ ప్రారంభించగా విజయవంతమైనట్టు అధికా రులు చెబుతున్నారు. మూడు నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు కేంద్రాల్లో మధ్యాహ్నం భోజనం వండించే సమయంలో ఫొటో తీసి ఆ వివరాలను పోషణ్ ట్రాకర్‌లో నమోదు చేయనున్నారు. ఆగస్టు 1 నుంచి అందరికి నూరుశాతం ముఖ ఆధారిత గుర్తింపును చేపట్టనున్నారు.

# జలుబు.. జ్వరం విజృంభిస్తున్న సీజనల్

## జలుబు..దగ్గు.. జ్వరం..గొంతునొప్పి
## ఎవరిని కదిలించినా.. ఇదే మాట
## దవాఖానలకు జనం బారులు
## ఓపీలో పెరుగుతున్న బాధితులు

### జలుబు.. దగ్గు.. జ్వరం.. గొంతునొప్పి.. ఎవరి నోట విన్నా..
### ఇదే మాట.. వాతావరణంలో ఏర్పడిన మార్పులు.....



అమృత్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వానాకాలం ప్రారంభంతో హైదరాబాద్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. దీంతో చిన్నా, పెద్ద తేడా లేకుండా.. ఆసుపత్రులకు రోగులు క్యూ కడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు.

వానా కాలంలో సాధా రణంగా గాలిలో తేమ శాతం పెరుగుతున్నది. దీని వల్ల వైరస్‌ల వ్యాప్తికి ఇది అనువైన కాలం. ఈ క్రమంలోనే గ్రేటర్‌లో జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పి తదితర ఫ్లూ లక్షణాలతో రోగులు దవాఖానలకు క్యూ కడుతున్నారు. మూడు నాలుగు రోజులుగా నగరంలో ఎవరిని కదిలించినా.. జలుబు, దగ్గు, గొంతు నొప్పితో బాధ ప డు తున్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల్లో సీజనల్ వ్యాధులు పెరుగుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. జలుబు, దగ్గు, జ్వరం కేసులు పెరుగుతున్నాయి. చిన్నపిల్లలు ఎక్కువగా ఇన్‌ఫెక్షన్స్‌కు గురవడంతో జలుబు, దగ్గు, జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలతో బాధపడే అవకాశాలున్నట్లు వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

### దవాఖానలో పెరుగుతున్న ఓపీ..

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రావడం సర్వసాధారణం. ఈ మధ్య కురిసిన వర్షాలతో సీజనల్ కేసులు పెరుగుతున్నాయి. చల్లదనం వల్ల ఎక్కువగా ఫ్లూ కేసులు అంటే జలుబు, జ్వరం వంటి కేసులు వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. దీంతో పాటు వైరల్ ఫీవర్ కేసులు కూడా ఎక్కువగా నమోదవుతున్నాయంటున్నారు. దీంతో బస్తీ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా దవాఖానలు, జిల్లా దవాఖానలతో పాటు ఉస్మానియా, గాంధీ, నల్లకుంట ఫీవర్ హాస్పిటల్స్‌లో రోగుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఇక చిన్నపిల్లలకు సంబంధించి నిలోఫర్ దవాఖానలో సైతం ఈ లక్షణాలతో కూడిన కేసులు ఎక్కువగా నమోదవుతున్నట్లు దవాఖాన వర్గాలు తెలిపాయి.

### చిన్నా పెద్దా తేడాలేకుండా..

వాతావరణంలో ఏర్పడిన మార్పులతో చిన్నా పెద్దా తేడాలేకుండా జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరం ఒంటి నొప్పులు తదితర ఫ్లూ లక్షణాలతో కూడిన సమస్యలతో రోగులు బాధపడుతున్నారు. ఈ లక్షణాలతో రోగులు ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలకు క్యూ కడుతున్నారు.































Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com